# CHALAPATHI INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY

**(Accredited by NBA, NAAC with 'A' Grade)**

*(Approved by AICTE, Affiliated To Acharya Nagarjuna University)*

Chalapathi Nagar, LAM, Guntur-522034

**Event:** 3 Day Workshop on **"PCB Design Fundamentals"**
**Dates: 05/08/2019 to 07/08/2019**
**Time:** 08.30 AM to 3:30 P.M
**Organized by:** ECE Department, in Association with APSSDC.






## ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రింటెడ్ సర్క్యూట్‌తో అవకాశాలు

లాం(తాడికొండ), ఆగస్టు 5: భవిష్యత్‌లో ఎలక్ట్రానిక్స్ రంగంలో పనిచేసేవారికి ప్రింటెడ్ సర్క్యూట్‌తో అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శిక్షకులు బీ.నాగరాజు తెలిపారు. ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు డిజైన్‌పై సోమవారం చలపతి కళాశాల ఈసీఈ విద్యార్థులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. పీసీబీ డిజైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా సర్క్యూట్ నమూనా తయారీపై విద్యార్థులకు వివరించారు. కళాశాల సీఈవో డాక్టర్ బీ.రవీంద్రబాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇటువంటి వర్క్‌షాప్‌లు మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టీ.రామకృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 06 August 2019
https://epaper.andhrajyothy.com/c/42189664

ఈనాడు
epaper.eenadu.net

## ఈసీఈ విద్యార్థులకు శిక్షణ

**లాం,(తాడికొండ):** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సహకారంతో చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విద్యార్థులకు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు డిజైన్ అంశంపై శిక్షణ తరగతులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ రంగంలో పని చేయాలనుకునే విద్యార్థులకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను దైనందిన జీవితంలో ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. శిక్షకులు నాగరాజు మాట్లాడుతూ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు అనేది ఎలక్ట్రానిక్ పరికరాలకు మూలస్తంభం లాంటిదని తెలిపారు. పి.సి.బి డిజైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా సర్క్యూట్ నమూనాను తయారు చేయవచ్చునని అన్నారు. కళాశాల సీఈవో డాక్టర్ బి. రవీంద్రబాబు ఈసీఈ విభాగాధిపతి టి. రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 06/08/2019 EditionName : ANDHRA PRADESH
( GUNTUR CITY, THADIKONDA ) PageNo : 01